శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

3653 కోట్లతో బద్వేల్ (గోపవరం NH67) గురువిందపూడి (NH16) హైవే అభివృద్ధిపై కేంద్ర కేబినెట్ నిర్ణయంపై ఎంపీ హర్షం

నెల్లూరు రూరల్, మే 29, ప్రభాతవార్త బద్వేల్ (గోపవరం NH 67) నుంచి గురువిందపూడి (NH 16) రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయడంపై కేబినెట్ నిర్ణయాన్ని ఎక్స్ ద్వారా వెల్లడించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎంపీ వేమిరెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్రం చూపుతున్న శ్రద్ధ కు ధన్యవాదాలు బద్వేలు నెల్లూరు రహదారిలో బద్వేల్ గోపవరం (NH 67) నుంచి గురువిందపూడి (NH 16) వరకు 4 లేన్ల హైవే నిర్మాణానికి 3653 కోట్లతో కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడంపై నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేబినెట్ నిర్ణయాన్ని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించగా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా మారనుందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర యువతకు అనేక అవకాశాలు దక్కుతాయని చెప్పారు. దీనిపై స్పందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రధాని మోదీ కి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి ఇది నిదర్శనమన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రహదారి అభివృద్ధి వల్ల ప్రాంతీయ అనుసంధానంతో పాటు ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందన్నారు. అలాగే యువతకు అనేక అవకాశాలు దక్కుతాయని పేర్కొన్నారు. ఈ హైవే కారిడార్ NH 67 (బద్వేల్) నుండి NH 16 (గురువిందపూడి) వరకు 108 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. కృష్ణపట్నం పోర్ట్‌కు ప్రయాణ దూరాన్ని సగానికి తగ్గించే ఈ మార్గం రాష్ట్రం లోని 3 ప్రధాన పారిశ్రామిక కారిడార్లను కలుపుతుంది.

సోలార్ విద్యుత్ వాడకాన్ని ప్రోత్సహించండి

- కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్,మే 29 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు తమ గృహాలకు సోలార్ ప్యానల్ లను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ను వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరికి సోలార్ విద్యుత్ వాడకంపై ప్రోత్సాహం కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంపై వివిధ కంపెనీల ప్రతినిధులు కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కమిషనర్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వాడకంతో విద్యుత్ చార్జీలను పూర్తిగా తగ్గించుకోవచ్చని తెలిపారు. దాదాపుగా 90 శాతం వరకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నారని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పర్యావరణహితమైన సోలార్ విద్యుత్ వినియోగంపై అందరూ అవగాహన పెంచుకొని సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచిన వివిధ కంపెనీల సోలార్ ప్యానల్ లను కమిషనర్ పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



మైనింగ్ అనుమతిపై ప్రజాభిప్రాయ సేకరణ

సైదాపురం, మే29, ప్రభాతవార్త మండల కేంద్రమైన సైదాపురం లోని మొలకలపూండ్ల గ్రామంలో నెల్లూరు ఆర్డీఓ నాగసంతోషి అనూష ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సమక్షంలో మైనింగ్ అనుమతు లపై గురువాం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ నాగసంతోషి అనూష మాట్లాడుతూ మొలకల పూండ్ల గ్రామంలోని సర్వే నెంబరు 804/పీ, 806/పీ2 లో ఒపెన్ కాస్ట్ పద్ధతిలో 32.758 హెక్టార్ల విస్తీర్ణంలో మైనింగ్ నిర్వహించేందుకు ధన్వి ప్రమోటర్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు ప్రభుత్వ అనుమతుల కొరకు దరఖాస్తు చేయగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రజల అభిప్రాయాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతుందని అందుకు అనుగుణంగా మైనింగ్ అనుమతులు ప్రభుత్వం ద్వారా ఇవ్వనున్నట్లు ఆమె అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ఆశోక్‌కుమార్, తహశీల్దార్ రమాదేవి, మైనింగ్ కంపెనీ ప్రతినిధి ఎస్‌కే జాఫర్, ఎన్జీవోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీడీపీ మహానాడులో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

నెల్లూరు రూరల్, మే 29, ప్రభాతవార్త కడపలో జరుగుతున్న మహానాడు ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహానాడు భోజన ఏర్పాట్ల కమిటీ సభ్యులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, శ్రీ వేదగిరి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, గూటూరు శ్రీధర్ నాయుడు కాకుపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

పి 4 స్ఫూర్తితో విద్యార్థుల దత్తత : గంటా రవితేజ

నెల్లూరు, మే29, ప్రభాతవార్త -వైద్యం నెల్లూరులోని ప్రభుత్వ వి.ఆర్.హైస్కూల్ ను ఆధునీకరణ పనులను నారాయణ గ్రూప్ డైరక్టర్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ గురువారం పరిశీలించారు. స్కూల్ లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కొరవడడంతో మంత్రి పి.నారాయణ చొరవ తీసుకుని భవనం అధునీకీకరించడానికి నిధులు మంజూరు చేయించారు. క్లాస్ రూమ్స్‌లో అవసరమైన బెంచీలు, డిజిటల్ బోర్డులు ఇతర మౌళిక సౌకర్యాలను కల్పించే బాధ్యతను నారాయణ విద్యా సంస్థలకు అప్పగించారు. 10 మంది విద్యార్థులను నారాయణ గ్రూప్ తరపున దత్తత తీసుకున్నారు. ఈ విద్యా సంవత్సరానికి స్కూల్ ను సిద్ధం చేసేలా నారాయణ గ్రూప్ డైరక్టర్ శరణి ఈ ఆధునీకరణ పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. వి.ఆర్.స్కూల్ ను సందర్శించిన సందర్భంగా గంటా రవితేజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పి 4 ఆలోచనను స్ఫూర్తిగా తీసుకుని భీమిలి నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూల్స్ లోని విద్యార్థులను దత్తత తీసుకోనున్నట్టు తెలిపారు. ఏ స్కూల్స్‌లో, ఎంతమందిని దత్తత తీసుకోవాలనేది స్థానిక నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. వి.ఆర్. స్కూల్‌లో జరుగుతున్న పనుల నాణ్యత ప్రమాణాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

సెలవుపై వెళ్ళిన జిల్లా కలెక్టర్ ఆనంద్

నెల్లూరు కలెక్టరేట్, మే 29, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ 15 రోజులు పాటు సెలవు పై వెళ్లారు. వ్యక్తిగత కారణాలపై ఆయన సెలవు తీసుకున్నారు. ఎఫ్ఎసిగా కలెక్టర్ బాధ్యతల ను జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్‌ను నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. శుక్రవారం నుంచి ఎఫ్ఐసి బాధ్యతలను కార్తీక్ చేపడుతారు.

క్రమశిక్షణకు మారుపేరు టిడిపి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

బుచ్చి మే 29 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ, పార్టీలోని నాయకులు,కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరు అని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశంసించారు. బుచ్చిరెడ్డి పాళెం లోని నారాయనాద్రి లేఔట్ నుండి 20 బస్సులు, 100 కార్లుతో పెద్ద సంఖ్యలో కడపలో జరిగే మహానాడుకు బయలు దేరుతుండగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జెండాఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతు నేను శాసనసభ్యురాలు అయిన తరువాత మొట్టమొదటగా మహానాడుకు వెళ్ళడం జరిగింది.అక్కడ ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నానని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యకర్తల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ఆమె ప్రశంసించారు. నారా లోకేష్ విజనరీ అద్భుతమని ప్రశంసించారు. మహానాడు మూడు రోజులు పండుగ వాతావరణం లాగా ఉన్నిందిన నాయకులు,కార్యకర్తల ముఖాలలో ఆనందాలు వెల్లి విరిశాయని ఆమె పేర్కున్నారు. మహానాడు వల్ల నాయకులు,కార్యకర్తలలో నూత నోత్సహం వెల్లి విరిసిందని ఆమె పేర్కున్నారు. నాయకులు, కార్యకర్తలు ఇంత క్రమశిక్షణగా ఉన్నారంటే అది పార్టీ గొప్పతనమని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకర్గం నాయకులు బుచ్చి నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, కోడూరు కమలాకర్‌రెడ్డి, నాపా వెంకటేశ్వర్లునాయుడు, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, బుచ్చి అర్బన్ గౌరవాధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణా, రూరల్ అధ్యక్షులు జగదీష్, వింజం రామానాయుడు, దొడ్ల కోదండరామిరెడ్డి, మోర్ల మురళీ, సొల్లేటి ప్రభాకర్, కౌన్సిలర్ బెల్లం మల్లారెడ్డి, కోవూరు నాయకులు మల్లారెడ్డి,కొడవలూరు నాయకులు చక్కా మధన్, పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

మంత్రి నారాయణ ఆలోచనలకు అనుగుణంగా వీఆర్ హైస్కూల్ రూపురేఖలు మార్పు

- నెల్లూరు వీఆర్ హైస్కూల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి
- మా నాన్న ఉన్నత స్థితికి వీఆర్ హైస్కూల్లో చదువుకోవడమే పునాది
- ప్రతి తరగతి గదిలో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు
- ఇంటర్నేషనల్ స్థాయిలో ప్లే గ్రౌండ్
- అనుభవం మెలకువలు తెలిసిన ఉపాధ్యాయులు ఎంపిక
- సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చిన మంత్రి కుమార్తె పొంగూరు షరణి

నెల్లూరు, మే29, ప్రభాతవార్త-వైద్యం భవిష్యత్ తరాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆలోచనలకు అనుగుణంగా వీఆర్వో హైస్కూల్‌ను ఇంటర్నేషనల్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలియజేశారు. నెల్లూరు వీఆర్ హైస్కూల్లో జరుగుతున్న ఆధునీకరణ అభివృద్ధి పనులను ఆమె క్షేత్ర స్థాయిలో ఎన్సీసీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. హైస్కూల్‌లోని ప్రతి తరగతి గదికి వెళ్లి జరుగుతున్న అభివృద్ధి పనులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేసిన 86 ఇంచెస్ డిజిటల్ స్క్రీన్‌లను స్వయంగా పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ల్యాబ్స్‌ను తనిఖీ చేశారు. అధునాతన హంగులతో తీర్చిదిద్దుతున్న క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరణి మాట్లాడుతూ వీఆర్వో హైస్కూల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో ప్రతి రోజు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. గత కొన్ని రోజులుగా వీఆర్వో హైస్కూల్లో అభివృద్ధి పనులు శరవేగంగా నాణ్యతా ప్రమాణాలతో జరుగుతున్నాయని తెలిపారు. మా నాన్న గా ఈ స్కూల్లో చదవారని, అయితే అప్పట్లో సరైన వసతులు లేవన్నారు. కానీ ఈ రోజు మా నాన్న గారు ఈ స్థాయికి రావడానికి వీఆర్ స్కూల్లో చదువుకోవడమే పునాది అని షరణి చెప్పారు. ప్రస్తుతం నేను ఈ స్థాయిలో ఉన్న కాబట్టి తాను చదువుకున్న స్కూల్‌కి ఏదో ఒకటి చేయాలని మంత్రి నారాయణ మహా సంకల్పానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆ విధంగా అధునాతన హంగులతో వీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దాలన్న బాధ్యతను తనపై ఉంచారన్నారు. గడిచిన నెల రోజులుగా ఎంతో పట్టుదలతో మంత్రి నారాయణ ఆశయాలకు అనుగుణంగా ఎన్సీసీ వారు ఇక్కడ అభివృద్ధి పనులను శరవేగంగా చేపడుతున్నారని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన అర్ధవంతమైన విద్యను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికతో వీఆర్ హైస్కూల్లో ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 86 ఇంచెస్ స్క్రీన్‌తో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతి గదులు విద్యార్థులను ఎంతగానో ఆకర్షించడంతో పాటు చదువు పట్ల ఆసక్తి చూపేలా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అదే విధంగా వీఆర్ హైస్కూల్లో నూతన టెక్నాలజీకి అనుగుణంగా అన్ని రకాల సబ్జెక్టులకు సంబంధించి ల్యాబ్స్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. మా నాన్న ఆలోచనకు అనుగుణంగా వీఆర్ హైస్కూల్లోని అన్ని తరగతుల గదులలో డిజిటల్ స్క్రీన్ ద్వారా విద్యా బోధన చేవడుతున్నట్లు చెప్పారు. అదే విధంగా ఇంటర్నేషనల్ స్థాయిలో క్రీడాప్రాంగణాన్ని రూపొందిస్తున్నట్లు పొంటూరు షరణి తెలిపారు. ఏదేమైనా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ స్థాయిలో వీఆర్ హైస్కూల్‌ను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. స్టీమ్ విధానం ద్వారా విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో అర్థమంతమైన విద్య బోధన చేయనున్నట్లు చెప్పారు. అదే విధంగా హైడ్రో ఫోనిక్స్ టెక్నాలజీని వీఆర్ హైస్కూల్లో ప్రత్యేకంగా ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల ఎంపిక సైతం శరవేగంగా జరుగుతుందన్నారు. ఒకప్పుడు వీఆర్ హైస్కూల్ ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉండబోతుందో చేసి చూపించబోతున్నామని పొంగూరు షరణి తెలిపారు.

ఎవ్వరూ అధైర్యపడవద్దు అండగా మేముంటాం

- కాకాణి పూజిత

నెల్లూరు రూరల్, మే 29, ప్రభాతవార్త ఇటువంటి కష్ట కాలంలో మా కుటుంబానికి అండగా నిలబడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సర్వేపల్లి ప్రజలకు, ధన్యవాదాలు తెలిపారు. న్యాయస్థానాలపై నమ్మకం ఉంది, ఖచ్చితంగా న్యాయం గెలుస్తుంది కాకాని కుమార్తె పూజిత తెలిపారు. నాన్న పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు మాది కాకపోవచ్చు, రేపటి రోజు భగవంతుడు న్యాయం చేస్తాడు అని ఆమె అన్నారు. కార్యకర్తలెవ్వరూ అధైర్యపడవద్దు, నాన్నలాగా, మేమంతా అండగా ఉంటాం సర్వేపల్లి ప్రజలకు భరోసా ఇచ్చారు. మా కుటుంబానికి అండగా నిలబడి, ధైర్యం అందించిన మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి, పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు. తెలిపారు. నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో మా తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రజల్లో అభిమానాన్ని సంపాదించుకున్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలకు అండగా నిలవాలని తాపత్రయపడిన వ్యక్తి అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం అన్నారు. కరోనా లాంటి ప్రాణాపాయ స్థితిలో కూడా, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తనను నమ్ముకున్న ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న ప్రజల మనిషి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఏ పదవి చేపట్టినా, ఆ పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి మా తండ్రి అని చెప్పారు. కుటుంబ సభ్యుల కంటే ప్రజలకే ప్రాధాన్యతనిచ్చిన మహోన్నత వ్యక్తి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో ప్రత్యర్థులుగా భావించాలి తప్ప, ఎవర్నీ శత్రువుగా భావించకూడదని మాకు ఉన్నత విలువలు నేర్పిన వ్యక్తి అలాంటి వ్యక్తిపై అక్రమ కేసుల అని ప్రశ్నించారు. నాన్నను ఇబ్బందులకు గురిచేయాలని అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపి భయపెట్టాలని చూడటం అన్యాయం. కేసులు పెట్టి భయపెట్టాలని చూసినా లెక్కచేయకుండా, ప్రజా గళాన్ని తన గళంగా వినిపించారు. బెయిల్ పిటిషన్ కొట్టి వేయలేదు బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణ కొనసాగుతుంది. సోషల్ మీడియాలో మా తండ్రి పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాస్తవాలు ఎప్పటికైనా బయటకు వస్తాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో నాయకులను, కార్యకర్తలను అధికార పార్టీ వాళ్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని కష్టాలు పెట్టినా, మా తండ్రి వెంట నిలబడుతున్న ప్రతి ఒక్కరికి మా కుటుంబ సభ్యుల తరఫున పేరు పేరున ధన్యవాదాలు. కేసులు, జైళ్లు తాత్కాలికం, తిరిగి నాన్న మీ అందరి ఆశీస్సులతో నిర్దోషిగా బయటకు వస్తారు. మా కుటుంబానికి అండగా నిలిచిన, మీ అందరి కోసం మేము నిరంతరం అందుబాటులో ఉంటాం అని తెలిపారు.

నెల్లూరులో ఆటోను ఢీకొన్న బస్సు : భర్త మృతి, భార్యకు గాయాలు

నెల్లూరు క్రైమ్, మే 29, ప్రభాతవార్త : మితిమీరిన వేగంతో వస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు వెనక నుండి ఢీకొనడంతో ఆటో ముందున్న కంటైనర్ కిందకు దూసుకెల్లడంతో నుజ్జు నుజ్జు అయింది. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న భర్త మృతిచెందగా, బయటకు దూకి భార్య ప్రాణాలు దక్కించుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు స్థానిక ప్రగతి నగర్‌కు చెందిన హబీబ్ (46), ఆలియా దంపతులు జిల్లా కోర్టు ప్రాంగణం ఎదురుగా బిర్యానీ హోటల్ నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి హబీబ్, ఆలియాలు దుకాణం మూసుకొని వస్తువులన్నింటినీ తమ ఆటోలో వేసుకుని ఇంటికి బయలుదేరారు. కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ కూడలి వద్దకు చేరుకునేసరికి ఓ భారీ కంటైనర్ మాగుంట లేఅవుట్ వైపు వెళ్తూ కూడలి వద్ద కాస్త స్లో అయింది. ఇది గమనించిన హబీబ్ ఆటోను నిలిపాడు. ఇదే సమయంలో ఆర్టిసి బస్టాండ్ వైపు నుండి మితిమీరిన వేగంతో వస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఆటోను వెనక నుండి బలంగా ఢీ కొట్టింది. దీంతో ఆటో కంటైనర్ కిందకు దూసుకెళ్లి నుజ్జునుజ్జయింది. ఆటో నడుపుతున్న హబీబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆలియా ఆటోలో నుండి దూకడంతో స్వల్ప గాయాలతో తప్పించుకుంది. సంఘటన విషయం తెలుసుకున్న నగర డిఎస్పి సింధుప్రియ, సౌత్ ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి, రోశయ్య ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికులు సహాయంతో మృతదేహాన్ని ఆటో నుండి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అలియా ఫిర్యాదు మేరకు సౌత్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న లింగసముద్రం టీడీపీ నాయకులు

లింగసముద్రం, మే29, ప్రభాతవార్త : అత్యంత భారీగా జరుగుతున్నటువంటి మహానాడు 2025 కార్యక్రమానికి లింగసముద్రం మండలం నుంచి మూడో రోజు గురువారం మండలంలోని నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మూడు రోజుల నుంచి జరుగుతున్న ఈ మహానాడు కార్యక్రమంలో పాలుపంచుకోవడం చాలా సంతో షంగా ఉందని తెలియజేశారు. అలాగే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముందు దృష్టితో ఈ రాష్ట్రాన్ని మరింత ముందు ఎలా వెళ్లాలో దిశా నిర్దేశాలు ఈ సభలో ఆయన తెలియజేశారు. టీడీపీ పార్టీకి కార్యకర్త ప్రధానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడప రంగయ్య, నరసయ్య, కృష్ణ, చిన్న పని, మాజీ సర్పంచ్ ఉమ్మనేని నరసింహారావు, వంకాయలపాటి మాల్యాద్రి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చేజర్ల నుండి మహానాడుకు బారీగా తరలిన టిడిపి నేతలు

చేజర్ల మే 29 ప్రభాతవార్త : కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి చేజర్ల మండలం నుండి అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు గురువారం వివిద వాహనాలలో తరలి వెళ్లారు. రాష్ట్ర దేవా దాయశాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి ఆద్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛంధంగా తరలి వెళ్లారు. చేజర్లలలో తెలుగుదేశం పార్టీనాయకులు రావి పెంచలరెడ్డి,రావి లక్ష్మీనరసారెడ్డి, బూదళ్ళ వీరరాఘవరెడ్డి ఆద్వర్యంలో తరలి వాహనాలలో తరలి వెళ్లారు. అలాగే కొలపనాయుడు పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీనాయకుడు అచ్చాల చెంచునారాయణరెడ్డి ఆద్వర్యంలో స్వచ్ఛంధంగా వాహనాలలో తరలి వెళ్లారు. పెళ్లూరు. తూర్పుపల్లి ,పుల్లనీళ్ళపల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీనాయకుడు కొమ్మి సిద్దుల నాయుడు ఆద్వర్యంలో భారీగా పలు వాహనాలలో తరలి వెళ్లారు.పెరమర్లపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తలపనేని జయంతులు నాయుడు ఆద్వర్యంలో తరలి వెళ్లారు.ఆదూరుపల్లి గ్రామంలో చీర్ల వెంకటే శ్వర్లు ఆద్వర్యంలో తరలి వెళ్లారు.కాకి వాయి,పాతపాడు గ్రామాలలో కొమ్మి సుబ్బా నాయుడు, పెంచలరెడ్డి ఆద్వర్యంలో తరలి వెళ్లారు, టిడిపి మండల అద్యక్షులు షేక్ సిరాజ్‌ద్దీన్ ఆద్వర్యంలో అన్ని గ్రామాలలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలను మహానాడుకు తరలించారు. కాగా ఆత్మకూరు నియోజ కవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు గత మూడు రోజులుగా అక్కడే వుండి మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకాని పూజితమ్మతో మాజీ మంత్రి అనిల్ మర్యాదపూర్వక భేటీ

నెల్లూరు రూరల్, మే 29, ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మొత్తం మాజీ మంత్రి జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డు నివాసంలో కాకాని పూజితమ్మతో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాఫ్ మాజీ చైర్మన్ కొండూరు అనిల్, మండల వెంకట శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాకాణి పూజిత ని కలిసి అండగా ఉంటాం

- వైసిపి యువజనవిద్యార్థి విభాగం నేతలు

నెల్లూరు రూరల్, మే 29, ప్రభాతవార్త : నెల్లూరు డైకాస్ రోడ్‌లోని కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసంలో ఆయన కుమార్తె కాకాణి పూజితని వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశిత్ రెడ్డి కలిసి ధైర్యం చెప్పారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి నిప్పులాంటి మనిషని న్యాయస్థానాల్లో ఆయన తన నిజాయితీ నిరూపించుకొని క్లీన్ చీట్‌తో బయటికి వస్తారని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును ఎండగట్టారు. అక్రమ కేసు బనయించి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష్య సాధింపు చర్యలకు దిగుడం ఆ పార్టీ పతనానికి నాంది అన్నారు. ప్రశ్నించే గొంతు నొక్కెందుకే వైసీపీ నేతలపై ఈ విధంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజా క్షేత్రంలో తెలుగుదేశం పార్టీకి పరాభవం తప్పదని హెచ్చరించారు.

గిరిధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జనార్దన్ రెడ్డి

నెల్లూరు రూరల్, మే 29, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నాయకులు, మహానాడులో భోజన ఏర్పాట్లు కమిటీ సభ్యులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి పలువురు రాష్ట్ర నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు.

అంబేద్కర్ గురుకులానికి 6 మంది ఎంపిక

కలువాయి మే 29 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయిలో జాస్వి- జాస్మి కోచింగ్ సెంటర్ నందు విద్యను అభ్యసిస్తున్న వివిధ పాఠశాలలకు చెందిన ఆరు మంది విద్యార్థులు నూటేటి లక్ష్మీ,జాహ్నవి, మోది బోయిన రాజహంసిక, ఈగ శివదేవికరెడ్డి, సత్తు ప్రేమ్‌కుమార్, ఈగ కౌశిక్,ఆవుల యోగేంద్ర, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు ఎంపికైయ్యారు. మహాత్మ జ్యూతిరావు పూలే బిసి గురుకుల పాఠశాల వారు ఐదవ తరగతి ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించి జిల్లాలోని ఆయా బిసి గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు తెలుపుతు హర్షం వ్యక్తం చేశారు.

రీసర్వే పారదర్శకంగా నిర్వహించండి

చేజర్ల మే 29 ప్రభాతవార్త : రైతులకు సంబందించిన భూము లపై రీసర్వే పారదర్శకంగా నిర్వ హించి రైతులకు మేలు చేకూర్చా లని తహసిల్దారు బి .మురళీ సూచించారు.ఈ సందర్భంగా గురు వారం మండలంలోని కొలపనా యుడు పల్లి గ్రామంలో నిర్వహి స్తున్న రీ సర్వేను ఆయన ఆఖస్మి కంగా పరిశీలించి పలు సూచనలు సలహాలు అందించారు. రీ సర్వే పారద ర్శకంగా గ్రామాలలో నిర్వహిస్తే రెవిన్యూ సమస్యలు పరిష్కార ంమౌతాయని రైతులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. రీ సర్వేలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందిగా నిర్వహించాలని కోరారు.ఈకార్యక్రమంలో రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, మే 29 ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 43.042 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎస్ఎఫ్‌సికి 250 , పెన్నా డెల్టాకు 3000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం94.863 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్ళు

కలువాయి మే 29 ప్రభాతవార్త : కడపలో మూడు రోజులు పాటు నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి మండలం నుండి తెలుగు తమ్ముళ్ళు తరలి వెళ్లారు. గురువారం చివరి రోజు నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో వివిధ వాహనాలలో మండల నాయకులు,అభిమానులు,కార్యకర్తలు, తరలి వెళ్లారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతు కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకష్ణ ఆదేశాను సారం మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళడం జరిగిందని ఆయన అన్నారు.

మహానాడు బహిరంగ సభకు తరలివెళ్లిన టిడిపి నాయకులు

కొడవలూరు, మే 29, ప్రభాతవార్త: మండల కేంద్రం నుంచి కడపలో జరుగుతున్న మహానాడు బహిరంగ సభ కార్యక్రమానికి మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు పంది శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిలాని, దుంపల బాబు, షేక్ నయాబ్, షేక్ బాషి, ఉయ్యాల నారాయణ, గంగపట్నం శ్రీనివాసులు, దుంపల కిరణ్, నీలి శెట్టి జనేష్, జిడ్డు వెంకట అభిలాష్, షేక్ పాజహాన్, గడ్డం సుబ్బు, షేక్ మహబూబ్ బాషా, షేక్ గఫార్, సుధాకర్, రసూల్ భాయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో యోగా శిక్షణ

విడవలూరు, మే 29, ప్రభాతవార్త : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారు లకు, సచివాలయం సిబ్బందికి యోగ శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో నగేష్ కుమారి ఆధ్వ ర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె ఆసక్తి గల మండల ప్రజలకు యోగా శిక్షణ కల్పించడం జరుగుతుందని ఆమె తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ జి ఎస్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక యోగా శిక్షణకు స్పందన

ఉదయగిరి, మే29, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం సామూహిక యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఒక్కరి యోగ ఒక దినచర్య కావడమే యోగేంద్ర కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని ఎంఈఓ -2 తోట శ్రీనివాసరావు అన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

ఉదయగిరి మండలంలో ఐదుగురు ప్రధానోపాధ్యాయులు బదిలీ

ఉదయగిరి, మే 29, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వారు ట్రాన్స్‌ఫర్ జరిగినవి ట్రాన్స్‌ఫర్ అయిన ప్రతి ఒక్కరు ప్రధానోపా ధ్యాయులు ఈ రోజే జాయిన్ కావాలని ఎంఈఓ తోట శ్రీనివాసులు తెలిపారు. ఉదయగిరి నుండి బాల కేశవులు బుచ్చికి ప్రభుత్వం ఉన్నత పాఠశాల నందు జాయిన్ కావాలని తెలిపారు. అలాగే గండిపాలెం ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు వింజమూరు మండలం కాటేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాయిన్ కావాలని తెలిపారు. కృష్ణంపల్లి ప్రధానోపాధ్యాయులు శివరాం రెడ్డి, కృష్ణపల్లి నుంచి చేజర్ల మండలం మామిడూరుకు బదిలీపై వెళ్లారు. అప్పసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి విజయ్ కుమార్ సంగం మండలం సిద్దన కొండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాయిన్ కావాలని తెలిపారు. వెంగళరావు నగర్ ఉన్నత పాఠశాల నందు మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా హెడ్ మాస్టర్ ఉదయగిరి బీసీ కాలనీ నందు ఉర్దూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జాయిన్ కావాలని ఆయన తెలిపారు. ఈ ఐదు మంది ఈ రోజు సాయంకాలం లోపల జాయిన్ కావాలని ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు తెలిపారు.

మహానాడుకు బయలుదేరిన కృష్ణపట్నం టిడిపి నాయకులు

ముత్తుకూరు, మే 29, ప్రభాతవార్త : కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి కృష్ణపట్నం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ ఆధ్వర్యంలో బయలు దేరారు. మామిడాల శ్రీనివాసులు, జి. మధు శర్మ దగ్గరుండి కార్యకర్తలను మహానాడుకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాగాల శివకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి ప్రధాత సిఎం చంద్రబాబు నాయుడేనని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారన్నారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కీలక పాత్ర వహిస్తున్నారని ఆయన అన్నారు. మహానాడుకు ముత్తుకూరు మండలం నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

చెన్ను సోదరుల ఆధ్వర్యంలో మహానాడుకు టిడిపి నేతలు

రావూరు,మే29ప్రభాతవార్త : కడపలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి ఆదేశాలతో,యవ నాయకుడు చెన్ను అశోక్ రెడ్డి సారధ్యంలో పెద్ద ఎత్తున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం మహానాడుకు కడపకు తరలి వెళ్ళారు. మహానాడుకు చెన్ను సోదరుల ఆధ్వర్యంలో వెలుతున్న రావూరు మండలానికి సంబందించిన బస్సులను పంగిలి చెక్ పోస్ట్ వద్ద ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, డిసియంఎస్ ఛైర్మన్ గంగోడి నాగేశ్వర రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు జన్ని రమణయ్య, టిడిపి నాయకుడు చెన్ను అశోక్ రెడ్డి,మండల పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డిలు జెండా ఊపి బస్సులను మహానాడుకు పంపించారు. ఈ సందర్భంగా చెన్ను అశోక్ రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు పెంచలకోన దేవస్థానం మాజీఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి సూచనలతో మహానాడుకు మండలం నుండి పెద్ద ఎత్తున జనసమీకరణతో బయలుదేరి వెల్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు నల్లవడ్ల రమణా రెడ్డి, ఆకిలివలస, తూమాయి గ్రామ సర్పంచ్‌లు చెన్ను పెంచల రెడ్డి, పైడిపూల చంద్రమోహన్, నాయకులు కూకాటి పెంచలయ్య, చిలకా ప్రసాద్ రెడ్డి, గడ్డం సంజీవ రెడ్డి, గోర్ల వెంకటేశ్వర్లు, పల్లమాల మల్లయ్య మూరంరెడ్డి మనోహర్ రెడ్డి, పైడిపూల చంద్రమోహన్, నల్లవడ్ల రాధాకృష్ణా రెడ్డి, యం. వెంకటరమణా రెడ్డి, పలు గ్రామాలకు చెందిన టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు వున్నారు.

యోగా ప్రతి ఒక్కరి దిన చర్యలో భాగం కావాలి

మనుబోలు మే 29 ప్రభాతవార్త : మండలకేంద్రమైన మనుబోలు కమ్యూనిటి హాల్లో యోగా శిక్షణపై గురువారం నాడు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా మనుబోలు ఎంపిడిఒ జలజాక్షి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో మే 21 నుండి జూన్ 21 వరకు యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 21 వ తేదిన విశాఖ పట్నంలో జరగబోయే 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గోనడం జరుగుతుందని అన్నారు. నెల రోజులపాటు యోగా శిక్షకుల ద్వారా వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈయోగ ద్వారా అనేక రకాల ఆరోగ్య సమస్యలు మానసిక బత్తిడులకు దూరంగా ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని అన్నారు. కనుక ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మనుబోలు పంచాయితీ సర్పంచ్ కంచి పద్మమ్మ యోగా మాస్టార్, కోటిరెడ్డి పంచాయితీ సెక్రటరీ గరుడయ్య, ఏఎంసి డైకర్టర్ బోలా శ్రీనివాసులు, ఆయుష్ శాఖ మడమనూరు ఆయుర్వేదిక్ అధికారి జగద్వీరి ,సచివాలయం సిబ్బంది పాల్గోన్నారు.

ఘనంగా కామ్రేడ్ జక్కా వెంకయ్య 7 వ వర్ధంతి

బుచ్చి మే 29 ప్రభాతవార్త : కామ్రేడ్ జక్కా వెంకయ్య 7 వ వర్ధంతి సిపిఎం పార్టీ కార్యాలయం బుచ్చిరెడ్డిపాళెంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ పాల్గోన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతునెల్లూరు జిల్లా కమ్యునిస్టు ఉద్యమంలో ఆయన ప్రముఖపాత్ర వహించారన్నారు. పేద,బడుగు,బలహీన వర్గాల ప్రతినిది వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. బాబ్రీ మసీదు కూల్చివేత సందర్భంగా జరిగిన మత కలహాలు జిల్లాలో జరగకుండా నిరోధించడంలో వెంకయ్య కీలకంగా వ్యవహరించి అందరి మనన్నలు పొందారని అన్నారు. నేటి యువతకు ఆయన ఆశయాలు,పోరాటాలు ఆదర్శం కావాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు, అధ్యక్షులు షేక్. మునీర్ అహ్మద్, సిపిఎం పార్టీ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, షేక్.జానీబాషా, పడవల సుబ్రహ్మణ్యం, కొమ్మి శ్రీనివాసులు, సిఐటియు నాయకులు రాధయ్య, రాజయ్య,మాల్యాద్రి, మల్లికార్జున, రాహుల్, కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

బుచ్చిలో సిందూర్ తిరంగయాత్ర

బుచ్చి మే 29 ప్రభాతవార్త :బుచ్చిరెడ్డిపాళెం సిందూర్ తిరంగయాత్ర పెద్దఎత్తున నిర్వహించారు.పహల్గామా దాడిలో 26 మందిని పాకిస్తాన్ ముష్కరులు కాల్చి చంపడం జరిగింది.మన భారతీయ హిందువులను చంపిన పాకిస్తాన్ మీద ప్రధాని నరేంద్రమోడీ ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించి పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను కూకటి వేళ్ళతో ప్రకళించి విసయం సాధించిన సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ ఏరియాలో బిజెపి అర్బన్ అద్యక్షులు రామిశెట్టి కళ్యాణ్‌కుమార్ ఆద్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న దివంగత రామిశెట్టి బాస్కరరావు విగ్రహం వద్దనుండి పెద్ద బస్టాండ్ వరకు తిరంగయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖండ సంఘచాలాక్ కేతిరాజు కేశవరావు, సమరసతా వేదిక జిల్లా అద్యక్షులు నేల నూతల శ్రీదర్ హిందూ చైతన్య వేదిక బుచ్చి ఖండ కన్వీనర్ పెల్లూరు కిష్ణయ్య, పూర్వ అద్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు మాచవరం శ్రీనివాసులు, అర్బన్ కార్యదర్శి గోలి సురేంద్ర, అర్బన్ ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసులు, బిజెపిఎం అర్బన్ అద్యక్షులు తానా మణికంఠ, మహిళా మోర్చ అర్బన్ అద్యక్షురాలు జడపల్లి పద్మమ్మ, అర్బన్ కార్యదర్శి శాలిని రాణి జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

బుచ్చిలో మహిళ మెడలో చైను లాక్కెళ్ళిన దుండుగులు

బుచ్చి మే 29 ప్రభాతవార్త : పట్టపగలే మహిళ మెడలో ఏడు సవర్లు బంగారు చైనును దుండుగులు లాకెళ్లిన సంఘటన బుచ్చిరెడ్డిపాళెంలో చోటు చేసుకుంది. కోదండరామపురంలోని శాంతి అనే మహిళ ఓ ఫంక్షన్‌కి వెళ్ళి ఇంటికి తిరి వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు దిచక్ర వాహనంపైన వచ్చి మెడిలోని బంగారు సరుడును లాక్కొని పరారు అయ్యారు. దీంతో మహిళలు కేకలు వేయడంతో గమనించిన స్థానికులు,బందువులు ద్విచక్ర వాహనదారులను కొంత దూరం వెంబడించారు. దుండుగులు బుచ్చి పోలీస్ స్టేషన్ మీదుగా బైపాస్‌రోడ్డులో జొన్నవాడ ఆర్చి వద్ద నుండి నెల్లూరుకి పరార్ అయినట్లు వారు తెలిపారు. బాధితులు పోలీసులును ఆశ్రయించారు. పోలీసులు సిసికెమెరాలలో పుటేజి పరిశీలించి ఎర్ర చొక్కా ధరించిన ఓ వ్యక్తిని అనుమానితుడుగా బాధితులు గుర్తించారు. పోలీసులు త్వరితగతిన నిందితుని పట్టుకొని తమకు న్యాయం చేయాలసిందిగా కోరారు.

జూన్ 1నుండి రేషన్‌డీలర్ నుండే రేషన్

మర్రిపాడు,మే29ప్రభాతవార్త: మర్రిపాడు మండలంలోని రేషన్‌కార్డు దారులకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ సరుకులను రేషన్‌షాపుల ద్వారా అందజేస్తారని మండల తహసిల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు.ఈ విషయాన్ని కార్డుదారులందరూ గమనించాలని ఇకనుండి ప్రతినెలా 1నుండి15వతేదీ లోపు రేషన్‌షాపుల వద్దకు వెళ్ళి నిర్ణయించిన సమయంలో రేషన్ సరుకులను పొందాలని ఆయన తెలిపారు.

రోడ్లపైనే అడ్డదిడ్డంగా లారీలు నిలుపుదల

ప్రమాదాలకు కారణవుతున్న పట్టించుకోని అధికారులు

మనుబోలు మే 29 ప్రభాతవార్త మండల కేంద్రమైన మనుబోలులోని బికి కాలనీ నుండి గ్రామంలోకి వెళ్లాలంటే ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి. జాతీయ రహదారి శాఖ అధికారులు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయకపో వడంతో జాతీయ రహదారిపై న వచ్చే వాహనాలకు ఎదురు వెళ్ళే పరిస్థితి ఉంది లేదంటే కనుమూపు మేర ఉన్న దూరాన్ని నాలుగు కిలోమీటర్లు జాతీయ రహదారి చుట్టుకొని రావల్సి వుంది. ఈ ప్రాంతంలో ఆర్టీసి సంస్థ వారు నెల్లూరు వైపు వెళ్ళే ప్రయాణికుల కొరకు తాత్కాలిక బస్‌స్టాపను ఏర్పాటు చేసి ఉన్నప్పటికి ఆ స్థలంలో లారీలు ఆపి ఉండడంతో బస్సులు నిలిపే పరిస్థితి కూడా లేదు. దీంతో ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను ప్రజలు ఎంపిడిఒకి విన్నవించుకోగా ప్రజల ప్రాణాల దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి జాతీయ రహదారి నిర్వహణ అధికారులకు పంపడం జరిగిందని అన్నారు. అయినప్పటికి ఎటువంటి ఫలితం లేదు. ఈ మార్గంలో సుమారు 30 అడుగులు వెడల్పు కల స్థలం ఆక్రమణకు గురి కావడం దానికి తోడు రోడ్డుపైన స్థానిక వ్యాపారస్తులు బోర్డులు, ఏర్పాటు చేసి ఉండడంతోపాటు ఎక్కడపడితే అక్కడ లారీలు భారీ వాహనాలు రోడ్డుపైన ఆపి ఉండడంతో ఇక్కడ స్థానికులు ప్రయాణం సాగించాలంటే నానా అవస్థలు పడుతున్నారు. జాతీయ రహదారి స్థలాన్ని కొంతమంది అక్రమించుకొని చిరు వ్యాపారస్తులకు ఇచ్చి రోజు బాడుగలు వసూరు చేస్తున్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

మహానాడుకు తరలివెళ్లిన టీడీపీ నాయకులు

సైదాపురం, మే 29, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు సభకు చివరి రోజున మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం భారీగా తరలివెళ్లారు. మహానాడు సభను విజయవంతం చేసేందుకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కడపకు తరలివెళ్లడం జరిగిందని టీడీపీ నాయకులు పెమ్మసాని దిలీప్ చౌదరి, అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు. వారి వెంట నాయకులు కేపీ రాజు, కరణం శ్రీనివాసులు నాయుడు, పాములూరు శ్రీనివాసులు నాయుడు, విజిన్ రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

మహానాడుకు కావలి నుంచి పదివేలకు పైగా తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

కావలి, మే29 ప్రభాతవార్త : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు కడపలో జరుగుతున్న మహానాడుకు కావలి నియోజకవర్గం నుంచి భారీగా తెలుగు తమ్ముళ్లు, అభిమానులు తరలివెళ్లారు. కావలి నియోజకవర్గం నుంచి దాదాపు పదివేలకు పైగా గురువారం తెలుగుతమ్ముళ్లు, అభిమానులు తరలివెళ్లారు. అందరికి ఎమ్మెల్యే దగుమాటి వసతులు సమకూర్చి అందరి మన్ననలను పొందారు. సహచర మంత్రులు, ఎమ్మెల్యేలతో బస్సులో మహానాడుకు ఎమ్మెల్యే దగుమాటి తరలివెళ్లారు. ఈ నియోజకవర్గంలోని కావలి పట్టణం పలు మండలాలకి చెందిన టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పదివేలమందికి పైగా తరలివెళ్లారు. అందరికి ఎమ్మెల్యే వాహనాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మహానాడు గొప్పతనాన్ని ఎమ్మెల్యే వివరించారు. నాలుగు దశాబ్దాలుగా తెలుగువాడి ఆత్మగౌరవ ప్రతీకగా ఉన్న తెలుగుదేశంపార్టీ పండుగ మహానాడు అన్నారు. జాతీయ అద్యక్షుడి నుంచి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ కలిసి చేసుకునే సంబరం మహానాడు అన్నారు. 1982లో టిడిపి ఆవిర్భవించిందని, మహానాడు కార్యక్రమం కూడా అదే ఏడాదినుండి ప్రారంభమైందని గుర్తుచేశారు. పార్టీలో మహానాడు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పార్టీ నిర్మాణం, సిద్ధాంతాలు, భవిష్యత్తు కార్యాచరణ, తదితర అంశాలపై అందరూ కలిసి చర్చించి తీర్మానాలు ఆమోదించుకోవడం పార్టీ ఆరంభం నుంచి వస్తున్న సాంప్రదాయమన్నారు. పార్టీ భూత, భవిష్యత్తు, వర్తమానాలపై చర్చలకు మహానాడు వేదికగా నిలుస్తుందన్నారు. మహానాడుకు మహిళలు కూడా తరలివెళ్లారు.

పరమ ధార్మికురాలు పుణ్యశ్లోకరాణి అహల్యాబాయి హోల్కర్ కుట్టుబోయిన బ్రహ్మానందం

కావలి, మే29 ప్రభాతవార్త : పరమ ధార్మికురాలు, పుణ్యశ్లోకరాణి అహల్యా బాయి హోల్కర్ సేవలు నిరుపమానమని బిజెపి నెల్లూరుజిల్లా కోకన్వీనర్ కుట్టుబోయిన బ్రహ్మానందం కొనియాడారు. కావలి పట్టణం రామ్మూర్తిపేటలోని షిరిడి సాయి బాబా మందిరంలో పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కుట్టుబోయిన ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. ఆమె జయంతిని నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అహల్యాబాయి హోల్కర్ దార్శనిక నాయకత్వాన్ని, ఆమె ఆధ్యాత్మిక శక్తిని ప్రేరేపించి 30 సంవత్సరాలు అంకితభావంతో, క్రమశిక్షణతో రాజ్యాన్ని పరిపాలించారన్నారు. ప్రస్తుత కాలంలో కూడా పరిపాలనలో మహిళలకు ఆమె ఆదర్శంగా నిలిచారన్నారు. ఆమె ప్రతిరోజూ నర్మదానదిలో స్నానం ఆచరించి మట్టితో శివలింగాన్ని తయారుచేసి ఆ లింగం సాక్షిగా న్యాయనిర్ణయం చేసేవారన్నారు. సామాన్యప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేవారన్నారు. ధార్మిక విషయాల్లో అహల్యాబాయి సాధన వలన ఆమెను దైవంగా పరిగణించేవారన్నారు. హిందూసమాజం ఆమెకు ఎంతగా రుణపడిఉందో అర్థమవుతుందన్నారు. స్వయంగా ఆమె శివభక్తురాలు అవడంతో అఖండ భారతావనిలో ఉన్న జ్యోతిర్లింగ స్థానాల్లో విదేశీయుల దాడిలో ధ్వంసం అయిన అనేక ప్రసిద్ధ శివాలయాల గర్భాలయాలను తిరిగి పునర్నిర్మించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతప్రధాని నరేంద్రమోడి అభివృద్ధితోపాటు సాంస్కృతిక చైతన్యాన్ని పునరుద్ధరిస్తున్నారని తెలిపారు. బిజెపి కావలి పట్టణశాఖ 1వ అధ్యక్షులు మందా కిరణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కూరాకుల సవీంద్ర, కోడూరు మురళికృష్ణ, మట్టా మల్లికార్జున, మేదమిట్ల మణిదీప్, రామయాదవ్, దేవస్థానం కమిటి బాధ్యులు టంగుటూరి శివప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ విషయంలో అలసత్వం విడనాడండి

కోవూరు, మే 29 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించిందని, ప్రస్తుతం ప్రభుత్వ గృహాలు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా సంబంధిత సచివాలయ పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సచివాలయం పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల గృహ నిర్మాణాలు చేసుకునే వారికి నిధులు పెంచిన నేపథ్యంలో సంబంధిత లబ్ధిదారుల్లో మరింత అవగాహన కల్పించి చేపట్టే నిర్మాణాలు మరింత వేగవంతం కావడమే కాకుండా సకాలంలో పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వహించే ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి డీఈ వెంకటేశ్వర్లురెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

మహానాడులో ఉదయగిరి సత్తా చాటిన ఎమ్మెల్యే

వింజమూరు, మే29, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా కడపలో చేపట్టిన మహా నాడు కార్యక్ర మానికి ఉద యగిరి నియో జకవ ర్గంలోని తెలుగుదేవం పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఎమ్మె ల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. గురువారం ఉదయం 8గంటలకే కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాల నుండి పలు వాహనాలలో నాయకులు, కార్యకర్తలు వింజమూరు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం దగ్గరకు చేరుకోగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకులకు స్వాగతం పలికి వింజమూరు నుండి దుత్తలూరు బయలుదేరి వెళ్లారు. దుత్తలూరులో వరికుంటపాడు, ఉదయగిరి, సీతారాంపురం మండలాల నుండి వివిధ వాహనాలలో విచ్చేసిన నాయకులను కాకర్ల ఆత్మీయంగా పలకరించారు. ఒక్క సారిగా నాయకులు, కార్యకర్తలు జై చంద్రబాబు జై నారా లోకేష్ జై కాకర్ల అంటూ నినాదాలతో వాహన శ్రేణి కదిలింది. గతంలో ఎన్నడూ కూడా ఇంత పెద్ద ఎత్తున వాహనాలలో ఉదయగిరి నియోజకవర్గంలో నుండి తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు మహానాడుకు తరలి వెళ్లిన సందర్భం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాకర్ల సురేష్ నాయకత్వంపై నమ్మకంతో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లడమే ఇందుకు నిదర్శనం అని పలువురు భావించారు. నియోజకవర్గంలో ప్రతి మండలం నుండి 100 బస్సులు సుమారు 250 కార్లలో తరలి వెళ్లడం తెలుగుదేశం పార్టీపై ప్రజలకున్న అభిమానం వ్యక్తం అవుతుంది.

పదవ తరగతి విద్యార్థిని మానస్వినిని అభినందించిన డా॥ దారా

కావలిరూరల్, మే29 ప్రభాతవార్త : కావలి 22వ వార్డు ఇందిరానగర్‌కు చెందిన కాకాని దర్గాబాబు కుమార్తె కాకాని సింధూర మానస్వి ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షాఫలితాల్లో 580/600లు మార్కులు సాధించి అందరి ప్రశంసలు పొందడం జరిగింది. ఈ సందర్భంగా కావలి 22వ వార్డు ఇందిరానగర్‌కు చెందిన ఆల్ ఇండియా కౌన్సిలర్ హ్యూమన్‌రైట్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోక్స్‌పర్సన్, భారతీయ జనతాపార్టీ మాజీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్వేరోస్ ఎంప్లాయిస్ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దారా శ్రీనివాసులు గురువారం సింధూర మానస్విని ఆశీర్వదించి బహుమతిని అందచేసి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దారా శ్రీనివాసులు మాట్లాడారు. సింధూర మానస్వి తండ్రి వృత్తివిద్య పెయింట్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ తన పిల్లలను కష్టపడి చదివిస్తూ వస్తున్నాడని తెలియచేశారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, చదువే ఉన్నత మార్గానికి సోపానమని తల్లిదండ్రుల కష్టాన్ని వృధాచేయకుండా కష్టపడి చదివి 580 మార్కులు సాధించినందుకు అభినందనలు తెలియచేశారు. చదువు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనకు ఇచ్చిన ఒక వరమని గుర్తుంచుకుంటూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి, డాక్టర్ అవ్వాలని మనసారా సింధూర మానస్విని దీవించడం జరిగింది.

జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్లో పడవల చొరబాటుపైన విచారణ

బిట్రగుంట మే 29ప్రభాతవార్త : బోగోలు మండలం జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్ లో బుధవారం ఆరు పడవలు ఇతర ప్రాంతా లనుండి రావడం పైన గురువారం ఇన్స పల్లి మేరైన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జానకిరామిరెడ్డి తో కలిసి కావలి ఫిషరీస్ ఏడి శ్రీనివాసులు, కోవూర ఫిషరీస్ అధికారులు విచా రణ నిర్వహించారు. ఈ ప్రాంత ంలో వేట నిషేధిత సమయం లో ఆరు పడవలు హల్చల్ చేయడంపైన మత్స్య కారులు ఫిషరీస్, మెరియిన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. దీనిపైన విచారణ చేపట్టగా వాతావరణం అనుకులి ంచకపోవడంతో ఆరుపడవలు ఈ ప్రాంతానికిరాగా అందులో బుధవారం రాత్రికే ఐదు పడవలు వెళ్లిపో యాయి. మిగిలిన పడవకు సంబందించి ఇద్దరు వ్యక్తులు కనపడలేదని వారు రాగానే వెళ్తామని అధికారు లుకు తెలియజేయగా అక్రమంగా నిబంధనలుకు విరుద్ధంగా వచ్చినందుకు అధికారులు ఐదు వేలరూ పాయ లు జరిమానా విధించారు. అక్రమంగా ఇతర ప్రాంతాలనుండి చొరబడితే కఠినచర్యలు ఉం టాయని హెచ్చరించారు.

నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలి

బిట్రగుంట మే 29 ప్రభాతవార్త : రాష్ట్రములో నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను 66 సంవత్సరాలకు ప్రయివేటు వారికి లీజుకు ఇచ్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు వస్తున్న వార్తల పైన రాష్ట్ర ప్రజా ఆరోగ్య వేదిక అధ్యక్షులు ఎంవి రమణయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ప్రజారోగ్యానికి విఘాతం కలిగించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో "ప్రజారోగ్యం" అంశంపై ప్రజా ఆరోగ్య వేదిక నిర్వహించిన సదస్సులు, రౌండ్ టేబిల్ సమావేశాలలో మాట్లాడిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, వైద్యులు, సామాజిక కార్యకర్తలు, హాజరైన ప్రజలు, అలాగే అన్ని జిల్లాలలో మేము చేపట్టిన ప్రజా అభిప్రాయ సేకరణలో 99% ప్రజలు విద్య, వైద్యం ప్రభుత్వమే నిర్వహించాలని కోరారని, కావున, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలల భవనాల నిర్మాణాన్ని మళ్లీ ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల సీట్లు, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తామని కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని,. కోవిడ్ పాండమిక్ సమయంలో ప్రయివేటు ఆసుపత్రులు కేవలం లాభాల ఆర్జించే దిశలో పనిచేయడం, ప్రజలకు ఉపశమనం కల్గించడంలో ప్రయివేటు వైద్యం పూర్తి వైఫల్యం చెందడం నుండి పాఠాలు నేర్చుకుని, ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాల ప్రకారం ఆరోగ్య బడ్జెట్టును 6 % జిడిపి కేటాయించి ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయడం వైపు దృష్టి పెట్టకుండా, కూటమి ప్రభుత్వం మరలా పిపిపి విధానంలో వైద్య కళాశాలల ప్రయివేటీకరణ చేయడాన్ని వెంటనే మానుకోవాలని ప్రజా ఆరోగ్య వేదిక విజ్ఞప్తి చేసింది. ప్రజారోగ్య పరిరక్షణలో ప్రభుత్వానిది ప్రధాన వాటాగా ఉండాలి. వైద్య, ఆరోగ్య రంగం ప్రభుత్వ అధీనంలో ఉంటే ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. ప్రయివేటు వైద్య రంగానికి జవాబు దారీతనంగానీ, సామాజిక బాధ్యత గానీ ఉండదు. కేవలం లాభాలే కావాలి వారికి. ప్రయివేటు వైద్య కళాశాలలో సీట్ల అమ్మకం పేద, మధ్యతరగతి మెరిట్ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుంది. ప్రభుత్వం దగ్గర డబ్బులేదు కనుక పిపిపి తెస్తామనడం సరిఅయిన వాదనకాదన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతగానే ఉండాలని, ఈ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని ప్రజా ఆరోగ్య వేదిక తరపున మేము కోరుతున్నాము. రాష్ట్ర ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడే దిశగా సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వేయింగ్ మిషన్లు పరిశీలన

వింజమూరు, మే29, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెల నుండి రేషన్ కార్డులు లబ్ధిదారులకు వారి పరిధిలో డీలర్ల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డీలర్లు షాపులకు చెందిన వేయింగ్ మిషన్లను తూనికల కొలతల అధికారి జాన్ శ్యామ్ సన్ తనిఖీ చేశారు. వేయింగ్ మిషన్‌లలో బరువులలో తేడాలు ఉంటే సరి చేసి సీల్ వేశారు. ఈ సందర్భంగా డీలర్లతో తహశీల్దార్ అమిత్ మాట్లాడుతూ లబ్ధిదారులతో సక్రమంగా సకాలంలో రేషన్ అందించాలన్నారు. షాపులకు రాలేని వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకు సరుకులు అందజేసేలా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. రేషన్ పంపిణీలో అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చేవూరు శ్రీనివాసులు, ఆర్ఐ ఇమ్రాన్, వీఆర్వోలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

శాంతి స్వరూపిణి అవతారంలో శ్రీ వింధ్య పరమేశ్వరి

వింజమూరు, మే29, ప్రభాతవార్త : వింజమూరుకు నైరుతి దిక్కున కొండమీద వెలసియున్న శ్రీ విద్య పరమేశ్వర అమ్మవారు బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శాంతి స్వరూపినిగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. వింజమూరు భక్త బృందం, గ్రామస్తులు ఉభయ దాతలుగా అమ్మవారి పూజా కార్యక్రమాలను జరిపించారు. ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక అభిషేకములు పూజా కార్యక్రమాలు జరిపించి అమ్మవారిని శాంతి స్వరూపిణిగా సర్వాంగ సుందరంగా సర్వాభరణాలతో సుగంధ పుష్ప పరిమళ మాలలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. అమ్మవారిని పల్లకిపై ఎక్కించి ఆలయం చుట్టూ ముమ్మూరు ప్రదక్షణ గావించారు. భక్తులు అమ్మవారి పల్లకిని మోసేందుకు పోటీలు పడ్డారు. అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారిని కనులారా దర్శించి పునీతులయ్యారు.

కామ్రేడ్ జక్కా వెంకయ్యకు ఘన నివాళి

**జలదంకి, మే29, ప్రభాతవార్త ఃఃః

పసుపుమయంగా మారిన నెల్లూరు సిటీ నియోజకవర్గం

నెల్లూరు, మే29, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు సిటీ నియోజక వర్గం లో పసుపుదళం కదం తొక్కింది. త మ అభిమాన నేత రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపుతో చేయి చేయి కలిపి మహా నాడు బాట పట్టింది. అధికారంలోకి వచ్చాక తొలిసారిగా నిర్వహిస్తున్న మ హానాడుకు నియోజకవర్గం ఆరు వేల మందికి పైగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, నేతలు వస్తారని అంచనా వేసిన మంత్రి అనుచరగణం అందుకుతగ్గ ఏర్పాట్లు చేసి అందరి ప్రశంసలు అందుకొంది. కడప జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర పసుపు పం డుగ మహోత్సవ ముగింపు సభకు నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి మంత్రి నారాయణ సైన్యం తరలి వెళ్లింది. నియోజకవర్గంలోని 28 డివిజన్ల నుంచి 112 ప్రైవేటు బస్సుల్లో టడీపీ కార్యకర్తలు, అభిమానులు డివిజన్ ఇన్‌ఛార్జీలతో పాటు రాష్ట్ర మహానాడుకు కదిలివెళ్లారు. తెలుగుతమ్ముళ్లు ఉత్సాహాన్ని ముందే అంచ నా వేసిన మంత్రి నారాయణ ఆరు వేల మందికి సరిపడా ఆహారం, ముప్పై వేల మంచినీటి బాటిళ్లు ఏర్పాటు చేశారు. మంత్రి నారాయణ ఆదేశాలతో టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి సిటీలోని వెంకటేశ్వరపురం, పాలిటెక్నీక్ కాలేజీ, మైపాడు గేట్, రైల్వే ఫీడర్స్ రోడ్, నాలుగు కాళ్ల మండపం, పాత మున్సిపల్ కార్యాల యం, వీఆర్సీ సెంటర్ లతో పాటు ఎస్వీజీఎస్ కాలేజీ మైదానంలో బస్ పాయింట్స్ ఏర్పాటు చేసి ఒక్కో బస్సుకు 50 ఆహార పొట్లాలను చేరవేశారు. అక్కడ నుంచి డివిజన్ సెంటర్‌లకు చేరిన బస్సుల్లో టీడీపీ కార్యకర్తలు ఉత్సాహంగా కడప బయలుదేరారు. విక్టరీ సింబల్ చూపిస్తూ జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తించారు. దాంతో నగర వీధుల్లో పసుపు సందడి నెలకొంది. పార్టీ క్యాడర్‌లో నూతనోత్సాహం వెల్లివిరి సింది. టీడీపీ నేతల్లో ఫుల్ జోష్ కనిపించింది. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి నారా చంద్రబాబునాయుడి ఆధ్వర్యంలో రామరాజ్యం నడుస్తోందని టీడీపీ నేతలు అంటున్నారు. ఏడాది కాలంగా ప్రజలు సుఖసంతో షాలతో ప్రశాంతజీవనం గడుపుతున్నారన్నారు. మహానాడుకు రమ్మని మంత్రి నారాయణ ఇచ్చిన పిలుపుకు వేలాదిగా కార్యకర్తలు తరలిరావడం ఆనందంగా ఉందంటున్నారు.

మామిడి తోటలు పరిశీలన

సైదాపురం, మే29, ప్రభాతవార్త మండల పరిధిలోని చాగణం, తిప్పి రెడ్డిపల్లి గ్రామాల్లో రైతులు పం డిస్తున్న మామిడి తోటలను మం డల ఉద్యానవన శాఖాధికారి ఆనం ద్ గురువారం పరిశీలించారు. ఇట ీవల కురిసిన తేలిక పాటి వర్షాల కా రణంగా మామిడి పండ్లకు ఈగ ఉ దృతి నియంత్రణ చర్యలపై రైతుల కు అవగాహన కల్పించారు. మామిడి తోటలు, పుచ్చకాయలు, జామ, బొప్పాయి, నిమ్మ వంటి ప్రత్యా మ్నా య మొక్కలపై ఆనంద్ రైతులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

ప్రారంభానికి ముస్తాబవుతున్న శ్రీకోదండరామస్వామి ఆలయం

వింజమూరు, మే29, ప్రభాతవార్త వింజమూరు పం చాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీ యందు నిర్మాణం అవుతున్న శ్రీకోదండరామస్వామి ఆలయం ప్రారంభా నికి ముస్తాబవుతుంది. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా కాలనీ వా సులు అభ్యర్థన మేరకు మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు కాలనీ వాసులు కాకర్ల సురేష్ ఎంపీ వేమిరెడ్డి గెలుపుకు కృషి చేస్తే శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో ఆలయం నిర్మాణం గావించారు. ఆ ఆలయం సర్వాంగ సుందర నిర్మాణంతో త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతుంది. ఆలయ ప్రారంభోత్సవానికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విచ్చేయున్నారని మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు తెలిపారు. అందులో భాగంగా బుధవారం ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రారం భానికి సిద్ధంగా ఉంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గోసు మహేష్ యాదవ్, కే.వీరబాబు కాలనీ వాసులు ఉన్నారు.

మహానాడుకు లో జెండాదిబ్బ నాయకులు

సంగం మే 29 ప్రభాతవార్త కడపలో జరిగే మహానాడులో సంగం మండలం జెండాదిబ్బ గ్రామం నుండి నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ పిలుపు మేరకు దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశా లతో మహానాడుకు రావడం జరిగిందని జెండా దిబ్బ నాయకులు తెలిపారు. మహానాడు ఇది ఒక అద్భుతమని వారు కొనియాడారు. జెండాది బ్బ,అరవపాళెం నుండి టిడిపినాయకులు పర్వ తాల వెంకటరత్నం, నెల్లూరు పెంచలయ్య, కో సూరు ఈశ్వరయ్య, ఆలూరు కిషోర్, నెల్లూరు చిన్నా, పత్తిపాటి కృష్ణయ్య, సయ్యద్ సన్నా వుల్లా, సీనయ్య,చలపతి, బ్రహ్మయ్య, మురళీ నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గిరిధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి

రాష్ట్ర అధ్యక్షుడు పల్లం శ్రీనివాస్

నెల్లూరు రూరల్, మే 29, ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లం శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కడప మహానాడు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్న గిరిధర్ రెడ్డిని కలిసి ఈ మేరకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని రాజకీయంగా మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవకుండా చర్యలు తీసుకోండి
-కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్,మే 29 ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పరి ధిలోని అండర్ బ్రిడ్జిల వద్ద వర్షపునీరు నిలిచి ప్రయాణికులకు అసౌకర్యం కలగ కుండా నిరంతరం పర్యవేక్షిస్తూ నీటిని తొలగించేయాలని కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భా గంగా స్థానిక 10వ డివిజన్ బాబూ గిరి జన కాలనీ, 17 వ డివిజన్ పార్థ సార థి లేఔట్ తదితర ప్రాంతాలలో జరుగు తున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులు, డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు, డ్రైన్ కాలువలు, సిసి రోడ్ల నిర్మాణం పనులను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. డివిజన్ వ్యాప్తంగా వివిధ భవనాలకు కొలతలు వేసి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. అనధికార, అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగిం చాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక రామలింగాపురం అండర్ బ్రిడ్జి సమీపంలోని యు.జి.డి సెక్షన్ పంప్ హౌస్ ను కమిషనర్ పరిశీలించి పనితీరును తనిఖీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో అండర్ బ్రిడ్జిలలో వర్షపు నీరు చేరి ప్రయాణికులకు ఆటంకం కలిగించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ శానిటేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాల్లో 34 మార్కులు

- పునర్ మూల్యాంకణలో 93 మార్కులు- వశిష్ట విద్యార్థిని సాధించిన ప్రగతి

కోవూరు, మే 29 ప్రభా త వార్త : ఇటీవల విడుదల అ యిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఐదు సబ్జెక్టుల్లో 90కి పైగా మార్కులు సా ధించిన ఓ విద్యార్థిని ఇంగ్లీ ష్‌లో34 మార్కులు రావ డంతో ఫెయిల్ కాగా పునం మూల్యాంకణలో 93మార్కులు రావడం గమనార్హం. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండ లంలోని వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న రామిశెట్టి సాయి కుందన హాల్ టికెట్ నెంబర్ 2518114071 గా ఉంది. ఈ విద్యార్థిని ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఐదు సబ్జెక్టుల్లో 100కు 90పైగా మార్కులు రావడం జరిగింది. అయితే ఇంగ్లీష్‌లో మాత్రం 34 మార్కులు రావడంతో ఆ విద్యార్థిని ఫెయిల్ అయినట్లు ఫలితాల్లో రావడం జరిగింది. అయితే పాఠశాల కరస్పాండెంట్ కె. రాధికారెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని సాయికుందన తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి ఇంగ్లీష్ సబ్జెక్టుకు పున: మూల్యాంకణం చేయాలని విద్యాశాఖకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థికి ఇంగ్లీష్‌లో 93 మార్కులు రావడం జరిగింది. దీంతో ఆ విద్యార్థినికి మొత్తం మార్కులు 548 కు చేరాయి. ప్రస్తుతం ఐఐఐ టీకి దరఖాస్తు చేసుకోవాలని తల్లిదండ్రులు భావించినా ప్రస్తుతం ఆ అవకాశం లేకుండా పోయింది. ఇప్ప టికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థుల జీవితాలతో ఇటువంటి ఆటలు ఆడు కోకుండా ఇటువంటి పేపర్లు దిద్దిన సంబంధిత వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా ర్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఈ విషయమై కరస్పాండెంట్ రాధికారెడ్డి మాట్లాడుతూ సాయికుందన ఐదు సబ్జెక్టుల్లో 90పైగా మార్కులు సాధించిందని కేవలం ఇంగ్లీష్‌లో ఫెయిల్ కావడంతో తాము తీవ్ర ఆవేదనకు గురయ్యామన్నారు. వెంటనే దీనిని పున: మూల్యాంకణం చేయగా 93 మార్కులు రావడం జరిగిందని, భవిష్యత్తులో ఇటువంటి రిమార్కులు రాకుండా సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే మృగాలను కఠినంగా శిక్షించాలి

- కడపజిల్లాలో మూడేళ్ల చిన్నారిపై లైంగిక దాడి జరగటం శోచనీయం
- విచ్చలవిడి తన్నాన్ని అరికట్టేందుకు పోలీసులతోపాటూ సమాజం ముందుకురావాలి
- బాధిత కుటుంబానికి అండగా జనసేన పార్టీ
- సమావేశంలో జనసేన పార్టీ జిల్లాప్రదాన కార్యదర్శి గనుకుల వెల్లడి

నెల్లూరు,మే29 ప్రభాతవార్త-విద్య సమాజంలో చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడుతున్న మానవ మృగాలను కఠినంగా శిక్షాంచాల్సిన అవసరం ఉందని జనసేనపార్టీ జిల్లా ప్రదాన కార్య దర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నా రు. గురువారం నగరంలోని స్థానిక గోమతినగర్‌లోని జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమపార్టీ జాతీయ మీడియా ప్రతినిధి,రాష్ట్ర టిడ్కోచైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాలమేరకు నేడు ఈ సమావేశాన్ని నిర్వహి చటం జరిగిందన్నారు. ఐదురోజల క్రితం కడపజిల్లాలోని మైలవరంలో అభం,శుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై సమీప బందువు లైంగిక దాడికి పాల్పడి, ఆపై హత్య చేయటం జరిగిందన్నారు. ఇటువంటి ఘట నల ద్వారా సమాజంతో మనాగవ మృగాలు బ్రదికే ఉన్నాయని అర్థమౌతుందన్నారు. ఇటువంటి మానవ మృగాలను అత్యంత కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఫోక్సో కేసులు పెట్టి వారిని శిక్షించాల న్నారు.ఇటువంటి విచ్చలవిడి ఘటనలను రూపుమాపేందుకు పోలీసు యాంత్రాంగంతోపాటూ సమాజంలోని పౌరులు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బాలికలకు వారి వారి తల్లిదండ్రులు చిన్నతనంలో ఎటువంటి జాగ్రత్తలు , విలువలు నేర్పిస్తారో, అటువంటి విలువలను పురుషులకు కూడా నేర్పించాలన్నారు. సమాజంలో చిన్నారులపైనే కాకుండా మహిళలపై కూడా దాడులుజరుగుతున్నాయని ఇటువంటి వాటిని జనసే పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేవరకు తాము పార్టీ తరపున అండగా ఉంటామన్నారు. వైకాపా హయాంలో ఎటువంటి నేరంచేసినా శిక్ష ఉండదు, చట్టం నుండి తాము తప్పించుకోగలుగుతామనే భావంయువతలో వచ్చిందన్నారు. ఇటీవల నగరంలో కూడా హత్యల సంఖ్య పెరుగుతుందన్నారు. యువత కత్తులను వెంట తీసుకుని తిరుగుతున్నారని, ఈ సంస్కృతికి అందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలో కొంత మంది నాయకులు వారి స్వలాభాలకోసం 25 సంవత్సరాల లోపు యువతను మత్తు, గంజాయికి బానిసలుగా చేసి వాడు కున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో నేరస్తులను , మానవ మృగాలను ఏరివేసేందుకు వెనకాడేది లేదన్నారు. యవత ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని సన్మార్గంలో నడవాలని పిలపునిచ్చారు. అ నంతరం జీరో టాలరెన్స్ ఫర్‌సెక్సువల్ వైలెన్స్ అనే ప్లకార్డులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికారప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి,జిల్లా కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నగర ఉపాధ్యక్షులు హర్షద్ అయూబ్,రూరల్ ఇన్‌చార్జ్‌పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్,నగర కార్యదర్శులు పసుపులేటి శరవణ, హేమచంద్ర, మహేష్‌శర్మ, నాయ కులు చైతన్య, గుర్రం కిషోర్‌బాబు, సురేష్,సుదామాధవ్,శ్రీకాంత్,పవన్,మనోజ్,గుత్తిశ్రీకాంత్,హుస్సేన్, ప్రసాద్‌యాదవ్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో వైసిపి ఆత్మీయ సమావేశం

మర్రిపాడు,మే29ప్రభాతవార్త : మర్రిపాడు మండలం బ్రాహ్మ ణపల్లిలో గురువారం ఆత్మ కూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్ర మ్‌రెడ్డి వైసిపినాయకులు, ప్రజా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవ ర్గంలో రాజకీయ పరిస్థితుల గురించి వారితో చర్చించారు. వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4న ఆత్మకూరు నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసం చేయడాన్ని నిరసిస్తూ ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నా రు. ఈకార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 4వ తేదీ ఉదయం 10 గంటలకు ఆత్మకూరులోని ఎంజిఆర్ మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ , అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పి స్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వైసిపి నాయకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కోనలో నృసింహుని సన్నిధిలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

పెంచలకోన(రాపూరు),మే29ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని గురువారం దెందులూరు ఎమ్మేల్యే చింతమనేని ప్రభాకర్ దర్శించుకున్నారు. కోనకు వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు,అర్చక స్వాములు ఆయనకు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు.అనంతరం ఆయన స్వామి వారి అన్న ప్రసాదానికి చింతమనేని ప్రభాకర్ ధర్మపత్నిచింతమనేని రాధా రాణి పేరు మీద రూ. 50 వేలు విరాళాన్ని ఆందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి, అర్చకులు నాగరాజు స్వామి, సిబ్బంది మస్తాన్, పలువురు ఎమ్మేల్యే అనుచరులు తదితరులున్నారు.

ప్రతి కార్యకర్తకు భోజన సదుపాయం మా బాధ్యత

కోవూరు, మే 29 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ మహానాడు కడపలో అద్భుతంగా కొన సాగుతుందని, రాష్ట్ర నలుమూలల నుంచి ఈ వేడుకకు హాజరవుతున్న వేలాది మంది నాయ కులు కార్యకర్తలకు భోజన సదుపాయం మా బాధ్యత అని ఏపీఈఎంసీఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. పార్టీ అధినేత సూచనల మేరకు ఈ వేడుకలో పాల్గొనే ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం అందించాలని తాము అత్యంత ప్రాధా న్యంగా తీసుకున్నామన్నారు. ఈ ప్రాంగణంలో పెద్ద ఎత్తున కౌంటర్లు ఏర్పాటు చేసి శుభ్రత, నాణ్యత, సమ యపాలనతో పాటు వారి వారి ప్రాంతీయ రుచులకు దగ్గరగా ఉండే విధంగా భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

పడుగుపాడు ఇన్‌చార్జి కార్యదర్శిగా ఈవోపీఆర్డీ

కోవూరు, మే 29 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న హజరత్‌బాబును ఇటీవల పం చాయతీరాజ్ కమిషనర్ నిధుల దుర్వినియోగంపై సస్పెండ్ చేయడం విధితమే. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో ఆదే శాల మేరకు పడుగుపాడు ఇన్‌చార్జి కార్యదర్శిగా ఈవోపీఆర్డీ శ్రీనివా సులు బాధ్యతలు స్వీకరించారు.

మహానాడుకు బయలుదేరిన కోవూరు కార్యకర్తలు

కోవూరు, మే 29 ప్రభాతవార్త : పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు కడపలో జరుగుతున్న మహానాడుకు కోవూరు మండల పసుపు సైనికులు గురువారం బస్సుల్లో బయలుదేరారు.కోవూరు మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

పెన్షన్, జీపీఎఫ్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఖజానా డిప్యూటీ డైరెక్టర్ గంగాద్రి

కోవూరు, మే 29 ప్రభాతవార్త : జిల్లాలో జూన్ నెల 4,5 తేదీల్లో నిర్వహించే పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ కార్యక్రమాలను ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఖజానా డిప్యూటీ డైరెక్టర్ గంగాద్రి అన్నారు. స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెల 4వ తేది నెల్లూరులోని కస్తూరిబా కళాక్షేత్రంలోనూ, 5వ తేది వింజమూరు లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలోనూ ఈ పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తమ శాఖకు సంబంధించిన డీఐజీ స్థాయి ఉన్నతాధికారులు హాజరవుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు తమ తమ పెన్షన్, జీపీఎఫ్‌కు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే ఈ అదాలత్‌లో పాల్గొని వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 13.75 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న టీఎఫ్‌సీ భవన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, త్వరలో ఈ భవనాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయ భవన పనులు కూడా మరింత వేగవంతం చేయా లని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కుమార్, ఉన్నారు.

జిల్లా వ్యాప్తంగా వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

కోవూరు, మే29, ప్రభాతవార్త జిల్లా వ్యాప్తంగా ఈనెల 29నుండి జూన్ 12వ తేదీ వరకు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలను నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వ్యవ సాయాధికారిణి పి.సత్యవాణి తెలిపారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీ లోని రైతు భరోసా కేంద్రంలో గురువారం రైతులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన ఆదునిక సాంకేతిక పరిజ్ఞానంపై రైతులు మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా సబ్సిడీతో అందజేస్తున్న డ్రోన్‌పరికరంపై అవగాహన రైతులు చేసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతుల జాబితాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. జాబితా పూర్తి అయి తుది జాబితా వచ్చినప్పుడు ప్రతి రైతు అతంటికేషన్ చేయించుకోవాలన్నారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పీఏ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ సలహాలు సూచనలను తప్పక పాటించాలన్నారు. ఆత్మ ప్రాజెక్టు డైరక్టర్ పి.శివన్నారాయణ మాట్లాడుతూ వరిలో కాండం కుళ్ళుతెగులు రాకుండా ఉండాలంటే పొలంలో మురుగుడు లేకుండా రైతులు జాగ్రత్త మహించాలన్నారు. ప్రభుత్వం రైతులకు వేరుశనగ, మినుములు, పెసలు విత్తనాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. వికసిత్ సంకల్ప్ అభియాన్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ లలిత్ శివజ్యోతి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానంపై మరింత అవగాహన చేసుకోవాలన్నారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వినీత మాట్లాడుతూ ఎడాకారు సీజన్‌కు జింక్ సల్ఫేట్ అవసరం లేదని ఫాస్పేట్ ను చాలా తగ్గించి వాడుకోవాలని రైతులకు సూచించారు.

అల్లూరులో రైతులతో సమావేశమైన శాస్త్రవేత్తలు

అల్లూరు,మే 29,ప్రభాతవార్త: అల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో నందు గురువారం ఆచార్య ఎన్జీరంగా వ్యవ సాయ విశ్వవిద్యాల యం . కృషి విజ్ఞాన్ కేంద్రం నెల్లూ రు వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ను ఉద్దేశించి సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీ దేవి మాట్లాడుతూ రైతులు అధిక ఎరువులు వాడుకుంట తగిన మోతాదులో వాడాలని. అదేవిధంగా పచ్చిరొట్టె విత్తనాలను సబ్సిడీలో రూపంలో తీసుకొని భూములు సారవంతం చేసుకోవాలని తెలిపారు. డాక్టర్ ఎస్ లోకేష్ బాబు కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి సేవలను రైతులకు విస్తృతంగా వివరించడం జరిగింది. అదేవిధంగా యువతను వ్యవసాయం వైపు ఆకర్షించడానికి ఆర్య ప్రాజెక్ట్ ఎంతగానో దోహద పడింది అని తెలిపారు. నెల్లూరు జిల్లా ఇఫ్కో మేనేజర్ లక్ష్మీనారాయణ నానో యూరియా మరియు నానో డిఏ పి వాడకం గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా వ్యవ సాయ అధికారులు గీతా కుమారి. కావలి డివిజన్ వ్యవసాయ అధికారి నాగరాజు. అల్లూరు మండల వ్యవ సాయ అధికారి వెంకటేశ్వర్లు రైతులకు ఖరీఫ్ సీజన్లో వరి పంటలో రకాల ఎంపిక. కలుపు యాజమాన్యం. చీడపీడలు నివారణ. ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కండలేరు అతిథిగృహంలో అగ్ని ప్రమాదంపై సందేహాలు

కండలేరుడ్యాం రాపూరు, మే 29 ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జలాశయం అతిథిగృహంలో బుదవారం జరిగిన అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు ఈ ప్రమాదం విద్యుత్ షార్క్ సర్క్యూట్‌తో జరిగిందని చెపుతుండగా పలువురు మాత్రం ఈ ప్రమాదంలో పలు కీలకమైన యం.బుక్‌లు, వర్క అడ్జస్ట్‌మెంట్ ఫైల్‌లు దగ్ధం అయినట్లు చెపుతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కోంత మంది అధికారులు కోన్ని పనులలో అవకతవకలకు పాల్పడినట్లు కోందరు విజిలెన్స్ కు ఫిర్యాదులు చేసినట్లు అందువల్ల విజిలెన్స్ విచారణకు వచ్చే సమయంలో ఇక్కడ ఈ ప్రమాదం జరిగిందన్న ఆరోపణలు వున్నాయి.ఈ ఫిర్యాదుపై విజిలెన్స్ విచారణ నిర్వహిస్తారన్న సమయంలో